కోదండ రామాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ

మిర్యాలగూడ రూరల్ : ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, మార్చి 27 : మండలంలోని ముల్కలకాల్వలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో బుధవారం శ్రీరామ, సీత, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలను వేద పండుతుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా ప్రతిష్ఠించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. వేడుకలను గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేడుకలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, ఆలగడప పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ రవీంద్రవరప్రసాద్, శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

మాడ్గులపల్లి : మండలంలోని తోపుచర్ల గ్రామంలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠి మహోత్సవంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగా యాదయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, నిరంజన్ పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

మీ సేవ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి, మార్చి 27 : ప్రజలంతా మీ సేవ కేంద్రాన్ని వినియోగించుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని అమ్మనబోలులో వినాయక మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సైదులు, పరశురాం, యాదయ్య, మురళి, కుమార్, మల్లేశ్, రాజు, లక్ష్మయ్య, శివప్రసాద్, కాటమయ్య, స్వామి పాల్గొన్నారు.

కమీషన్ పెంచాలని పెట్రోల్ బంక్ డీలర్ల నిరసన

ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందచేస్తున్న పెట్రోల్ బంక్ డీలర్లు

మిర్యాలగూడ, మార్చి 27 : ఏడేండ్లుగా కమీషన్ పెంచకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తూ జిల్లా పెట్రోల్ బంక్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆర్డీఓ కార్యాయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఓసీఎల్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ పెరిగిన ఖర్చులతో బంక్‌ల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కమీషన్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్‌పీసీఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రమాద శ్రీనివాస్ మాట్లాడుతూ పెరిగిన ధరలతో బంక్ నిర్వాహకులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కమీషన్ పెంచాలని కోరారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దైద రవీందర్, హరిప్రసాద్, శ్రీనివాస్‌నాయక్, శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌ఐ

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ

చందంపేట, మార్చి 27 : ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని చందంపేట ఎస్‌ఐ సతీశ్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ గ్రామాల ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలతో మోసపోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దన్నారు. పిల్లలకు ఫోన్‌లు ఇచ్చి ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలను చేయొద్దన్నారు. కార్యక్రమంలో మున్నయ్య యాదవ్, ప్రతాప్‌రెడ్డి, దశరథం, శ్రీను, యాదయ్య, రాములుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా, మార్చి 27 : మండలంలోని యాచారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్నారం, వెంకటాద్రిపాలెం, ముక్కామల, కోసలమర్రి గ్రామాల్లో నేటి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏఈ బాలూనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నారం ఫీడర్ లైన్ 11 కేవీ విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలను కొట్టేందుకు ఎల్‌సీ తీసుకున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, వాణిజ్య వినియోగదారులు సహకరించగలరని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, KOPPULA SUDHAKER REDDY, S/o. Ramreddy Koppula (Old Name), R/o. H.No. 4-10-765, Siddartha Colony, DVK Road, Nalgonda, Pin-508 001, Telangana State. I have Changed My Name as KOPPULA SUDHAKAR REDDY, S/o. Ramreddy Koppula (New Name).

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

PLOT FOR SALE
★విజయవాడ హైవే @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9666607146.
NT-5746

PLOT FOR SALE
★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్
విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.)
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

నీటి కోసం బావుల పూడికతీత

శాలిగౌరారం మండలం మాధారంలో బావిలో పూడిక తీస్తున్న క్రేన్

శాలిగౌరారం, మార్చి 27 : గత పదేండ్లుగా చింత లేకుండా వ్యవసాయాన్ని పండుగలా చేసుకున్న రైతాంగానికి ప్రస్తుతం కష్టాలు చుట్టుముట్టాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ప్రాజెక్టులు, చెరువులు వట్టిపోయి కాల్వల ద్వారా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. సాగుకు నీళ్లు లేక కండ్ల ముందే పంట పొలాలు మాడిపోతుంటే చూస్తూ ఊరుకోలేని రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పంటలను కాపాడుకోవడానికి ట్యాంకర్ల సహాయంతో నీళ్లు పెడుతున్నారు. కొత్తగా బోర్లు వేస్తున్నారు. మరో పక్క ఏనాడో తవ్విన బావుల్లో పూడిక తీయిస్తున్నారు. క్రేన్ సహాయంతో మట్టిని తీస్తుండడంతో ఎనకటి కాలాన్ని తలపిస్తున్నాయి.

మాదారంలో తీవ్ర నీటి ఎద్దడి

శాలిగౌరారం మండలంలోని మాదారం గ్రామానికి చెందిన రైతు చింతల సైదులు తనకు ఉన్న 5.30 ఎకరాల్లో కొన్నేండ్లుగా వరి పండిస్తున్నాడు. ఆయనకు పాతబావితో పాటు రెండు బోర్లు ఉన్నాయి. వాటి ఆధారంగానే ఈ యాసంగిలోనూ మొత్తం సాగు చేశాడు. ప్రస్తుతం పంట పొట్ట దశకు చేరుకున్నది. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో రెండు ఎకరాలు మాత్రమే పారుతున్నది. మరో మూడున్నర ఎకరాలు వాడిపోయే దశకు చేరుకున్నది. ఎలాగైనా పంటను కాపాడుకోవాలనే ఉద్దేశంతో పాత బావిలో క్రేన్ సహాయంతో పూడిక తీయిస్తున్నాడు. దీనికోసం రూ.50వేల వరకు ఖర్చు వస్తుందని రైతు సైదులు వాపోయాడు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : ఆర్డీఓ

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, మార్చి 27 : ఎన్నికల్ కోడ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆయా రాజకీయపార్టీల నాయకులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో శెట్టిపాలెం, ఆలగడప ఎక్స్‌రోడ్డు, జాన్‌పహాడ్ రోడ్డు, దామరచర్ల మండలం వాడపల్లి వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఫిర్యాదు చేయాలనుకుంటే ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 08689295001 నంబర్‌కు కాల్ చేయాలని, లేదా సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఏ పార్టీ వారైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. సమావేశంలో ఆయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ టీఏఎంఎస్‌ఏ కార్యవర్గం

వెంకటరమణ

శ్రీనివాస్

నల్లగొండ, మార్చి 27 : తెలంగాణ అగ్రికల్చర్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్(టీఏఎంఎస్‌ఏ)ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యవర్గం బుధవారం నల్లగొండలోని వ్యవసాయ కార్యాలయంలో ఆ సంఘం నేత, ఎన్నికల అధికారి దశరథ సారథ్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా నల్లగొండ వ్యవసాయ కార్యాలయంలో పనిచేసే వి.వెంకటరమణ, కార్యదర్శిగా సూర్యాపేటలో పనిచేసే టి.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. సహాధ్యక్షుడిగా ఎన్.వెంకటరమణ, కోశాధికారిగా రామ్మోహన్‌రాజు, 16 మంది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. టీఎన్‌జీఓ అధ్యక్షుడు నాగిళ్ల మరళి, కార్యదర్శి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన టీఎన్‌జీఓ నేతలు రాజు, నర్సింహాచారి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : తాసీల్దార్

5కే రన్‌ను ప్రారంభిస్తున్న తాసీల్దార్ కృష్ణయ్య

నిడమనూరు, మార్చి 27 : మే 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని నిడమనూరు తాసీల్దార్ జంగాల కృష్ణయ్య సూచించారు. ఓట్ ఫర్ ష్యూర్ నినాదంతో మండల కేంద్రంలో బుధవారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన 5కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గోపాల్ రావు, ఎంపీడీఓ వెంకటేశం, ఎంపీఓ రామలింగయ్య, ఏఎస్‌ఐలు జోజి, రమేశ్, పంచాయతీ కార్యదర్శులు మధుసూదన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు

అక్రమ కట్టడాలను తొలగించాలి

- నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

నార్కట్‌పల్లి, మార్చి 27 : మండల కేంద్రంలోని కూరగాయల అంగడి స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని కోరుతూ నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో పంచాయతీకి సంబంధించిన భూమిని ఆక్రమించి యథేచ్ఛగా వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్‌తోపాటు డీపీఓ, డీఎస్పీ, ఆర్డీఓలకు సైతం వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మేడబోయిన శ్రీను యాదవ్, నోముల నాగరాజు, గూడూరు అంజిరెడ్డి, నడింపల్లి శ్రవణ్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ ప్రమీల, ఎస్‌ఐ వీరశేఖర్

పోలింగ్ కేంద్రాల పరిశీలన

త్రిపురారం, మార్చి 27 : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తాసీల్దార్ ప్రమీల, ఎస్‌ఐ వీరశేఖర్ బుధవారం పరిశీలించారు. కరెంట్ సౌకర్యం, టాయిలెట్స్, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ర్యాంప్స్ పని చేస్తున్నాయా? అనే అంశాలను పరిశీలించారు. పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు. వారి వెంట ఆర్‌ఐ సైదులు, బీఎల్‌ఓలు ఉన్నారు.

ఆర్థిక సాయం

మాడ్గులపల్లి, మార్చి 27 : మండల కేంద్రానికి చెందిన కామెర్ల సోమయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి జానయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు

- ఆ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

శాలిగౌరారం, మార్చి 27 : తాను బీఆర్‌ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని ఆ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు కొంతమంది పుకార్లు చేస్తున్నారని, అలాంటి పుకార్లను నమ్మవద్దని అన్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.

యాచకులకు అల్పాహారం పంపిణీ

మిర్యాలగూడ టౌన్, మార్చి27 : హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని యాచకులు, అనాథలు, మానసిక వికలాంగులకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హౌస్ ఆఫ్ ప్రేయర్ నిర్వాహకుడు హన్యానాయక్ మాట్లాడుతూ గుడ్‌ఫ్రైడే ఉపవాస దీక్షలు, వేసవి దృష్ట్యా అనాథలకు ఉదయం, సాయంత్రం మజ్జిగ, పండ్లు, అల్పాహారం పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో రమాబాయి, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ వ్యక్తి మృతి

పెద్దవూర, మార్చి 27 : కారు, బైక్ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన పెద్దవూర మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మండలం బోయగూడేనికి చెందిన గోపి, మధు బుధవారం సాయంత్రం పెద్దవూర వైపు నుంచి కొండమల్లేపల్లి వైపునకు బైక్‌పై వెళ్తుండగా మండల పరిధిలోని విశ్వనాథ స్పిన్నింగ్ మిల్ సమీపంలో హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం నాగర్జునసాగర్‌లోని కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గోపి మృతి చెందగా, మధును మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ వీరబాబు తెలిపారు.

మొబైల్ అప్పగింత

త్రిపురారం, మార్చి 27 : మండలంలోని రాగడపకు చెందిన పోలేపల్లి నాగయ్య గత సోమవారం మధ్యాహ్నం పొలం నుంచి గడ్డికట్టలను ఇంటికి తెచ్చే క్రమంలో అతని మొబైల్ ఎక్కడో పడిపోయింది. దాంతో నాగయ్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా బుధవారం ఉదయం పోలీసులు గ్రామానికి వచ్చి ఫోన్‌ను గుర్తించి నాగయ్యకు అప్పటించినట్లు ఎస్‌ఐ వీరశేఖర్ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

చందంపేట, మార్చి 27 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆలంపల్లి నర్సింహ అన్నారు. బుధవారం దేవరకొండ ఆర్టీసీ బస్టాండు వద్ద వాసవీ వనితా క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీ ట్రాఫిక్ మేనేజర్ సైదులు, 104ఏ రీజియన్ చైర్మన్ కొండూరు శోభన్ బాబు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు నీలా భిక్షమయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు విజయ, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పానుగంటి మల్లయ్య, కె.మల్లయ్య, రమేశ్, నీలా సంజీవ్‌కుమార్, ఆలంపల్లి పద్మ, మాధవి, కంటి పద్మ, శిరీష, ఆంజనేయులు, సత్యం, రవికుమార్, రాజారావు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నర్సింహ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఈ చంద్రమోహన్

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

- విద్యుత్ ఎస్‌ఈ చంద్రమోహన్

కొండమల్లేపల్లి, మార్చి 27 : డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని విద్యుత్ ఎస్‌ఈ చంద్రమోహన్ అధికారులకు సూచించారు. బుధవారం మండంలోని జనప్రియ ఫంక్షన్ హాల్‌లో దేవరకొండ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజు రోజుకూ ఎండలు తీవ్రమతున్నందున విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని, ఈ క్రమంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కొండమల్లేపల్లి, దేవరకొండ పరిధిలో 24 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రాన్ని పరిశీలించారు. సమావేశంలో డీఈ విద్యాసాగర్, ఏడీఈలు సాగర్ రెడ్డి, సైదులు, ఏఈలు దేవోజీనాయక్, ఖాజా, వినోద్, మురళీకృష్ణ, రాకేశ్, మణిపాల్, రవికుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి, పక్కన ఎంపీడీఓ చంద్రశేఖర్

తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

- ఎంపీపీ శ్రీదేవీగంగాధర్‌రావు

నకిరేకల్, మార్చి 27 : గ్రామాల్లో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీగంగాధర్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ట్రాన్స్‌ఫార్మర్ల కొరత ఉందని, అక్కడక్కడ ఎలక్ట్రికల్ పోల్స్ అవసరమున్నాయని, ఉపాధి కూలీలకు వేసవి అలవెన్స్ అందజేయాలని, ఇంటి రిజిస్ట్రేషన్ కోసం నివాస ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలని అధికారులను ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్థానిక రైతుల బోర్లను లీజుకు తీసుకొని మంచినీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. వీలైనంత తొందరగా రైతుల నుంచి ధాన్యం సేకరించి వారి ఖాతాల్లో డబ్బు జమయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ ఫర్వేజ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీలు ఇమ్మడపాక లక్ష్మీవెంకన్న, బోయిళ్ల కిశోర్, యాస్మిన్, లోడె సాగర్, వీరార్జున్‌రెడ్డి, మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్న సీఐ నాగార్జున

ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం : సీఐ

మిర్యాలగూడ, మార్చి 27 : పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని టూటౌన్ సీఐ నాగార్జున అన్నారు. గురువారం పట్టణంలోని నేతాజీ కూరగాయల మార్కెట్‌కు వచ్చే వినియోగదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతుండడంతో ఆయన మార్కెట్‌ను సందర్శించి రోడ్డు మీదకు వచ్చిన షాపులను వెనక్కి జరిపించి వాహనాలను పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేయించారు.

తోపుడు బండ్ల వ్యాపారులతో మాట్లాడుతూ బండ్లను రోడ్డు మీదకు తీసుకురావద్దని సూచించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్‌ఐ మోహన్‌బాబు, సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున

ఉద్యోగ పరీక్షలకు ఫీజు లేకుండా దరఖాస్తులు తీసుకోవాలి

- బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున

నల్లగొండ రూరల్, మార్చి 27 : కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రకారం ఉద్యోగ పరీక్షలకు ఫీజు లేకుండా దరఖాస్తులు తీసుకోవాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి నేడు నిరుద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. అన్ని ఉద్యోగాల పోటీ పరీక్షలకు దరఖాస్తులను ఉచితంగా తీసుకుంటామని చెప్పి ఇప్పుడు ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల ఫీజు నిర్ణయించడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్లికేషన్ చేసుకునేలా చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎంపికైన 615 ఎక్సైజ్ ఉద్యోగులకు శిక్షణ ప్రారంభించాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్వీ నాయకులు నోముల క్రాంతి, రొమ్ముల నాగయ్య, నోముల శంకర్, సురేశ్‌రెడ్డి, సుందర్, కిరణ్, వెంకన్న, లింగస్వామి, హరీశ్, గణేశ్ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను బలపరచండి

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడ, మార్చి 27 : ప్రజా హక్కుల కోసం జరిగే ప్రజా ఉద్యమాలను బలపర్చాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ కోరారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ప్రజాసంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, సీఐటీయూ జిల్లా నాయకుడు గౌతంరెడ్డి, వినోద్‌నాయక్, మోహన్‌నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోయినవి
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! నేను అనగా రాచకొండ నాగరాజు, S/o. కిష్టయ్య, గ్రామం, మం॥ యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లా. నా యొక్క ప్లాట్ సర్వే నెంబర్ 60, బ్లాక్ నెంబర్ 14, డాక్యుమెంట్ నెంబర్ 1686/2004. 200 చ॥గ॥ డాక్యుమెంట్ నెంబర్ 424/2004. 200 చ॥గ॥ ఒరిజినల్ డాక్యుమెంట్ యాదగిరిగుట్ట బస్టాండ్ వద్ద పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు. Cell: 6281505942.